నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం । తెలంగాణ
30 మే 2026

ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలి

మండుటెండల్లో నీళ్లు, నీడ లేక ఇబ్బందులు

మల్హర్, మే 29 (నినాదం):

తీవ్రంగా మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కనీస వసతులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆన్‌సాన్‌పల్లిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రాజ్ కుమార్ (ఢిల్లీ) ఆరోపించారు.మండుటెండల్లో పనిచేస్తున్న కూలీల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. కూలీలు అనారోగ్యానికి గురైతే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. వెంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలకు తాగునీరు, విశ్రాంతి కోసం నీడ, ప్రాథమిక వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఉపసర్పంచ్ బానోత్ రాజేందర్

అడ్వాలపల్లి యూత్‌కు క్రికెట్ బ్యాట్, బాల్ పంపిణీ

మల్హర్, మే 29 (నినాదం):

అడ్వాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని యువతకు గ్రామ ఉపసర్పంచ్ బానోత్ రాజేందర్ క్రికెట్ బ్యాట్ మరియు బాల్‌ను స్పాన్సర్ చేసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమ ప్రతిభను క్రీడల ద్వారా చాటాలని సూచించారు. యువత శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవరచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అడ్వాల రాజు, సీనియర్ నాయకుడు ఇప్ప కృష్ణాకర్‌తో పాటు గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనానికి యోగ అవసరం

బిల్లపాటి కృష్ణారెడ్డి

చేవెళ్లలో ఉచిత యోగా తరగతులు

చేవెళ్ల మే 29(నినాదం):

యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుం దని యోగ శిక్షణ నిర్వాహకులు బిల్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. చేవెళ్ల మోడల్ స్కూల్‌లో ప్రతిరోజు ఉదయం 5:30 నుంచి 6:30 గంటల వరకు ఉచిత యోగ తరగతులు నిర్వహిస్తున్న ట్లు ఆయన తెలిపారు. యోగ ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యకర జీవనానికి దోహదపడుతుందని పేర్కొంటూ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించిన కౌన్సిలర్ కళ్యాణి

చేవెళ్ల మే 29(నినాదం):

చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు (అంగడి బజార్)లో విద్యుత్ సమస్యలపై స్పందించిన కౌన్సిలర్ మంగలి కళ్యాణియాదగిరి స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి 15 కరెంటు స్తంభాలు, లైట్లు మంజూరు చేయించారు. శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు కాలనీలో పరిశీలన నిర్వహించగా త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ కృషికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలకు వేలంపాట

కల్వకుర్తి మే 29 (నినాదం)

కల్వకుర్తి పట్టణంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి సమక్షంలో నేడు ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాల యంలో మోటార్ వెహికల్స్‌కు వేలం పాట నిర్వహించడం జరుగుతుంది. మద్యం,సరుకుల రవాణా, నిఘా, వాహనాల జప్తు చేయబడిన వాహనాలకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యం రవాణాను అరికట్టడానికి మరియు చట్టబద్ధమైన మద్యం సరఫరాను పరిశీలించడానికి ఎక్సైజ్ శాఖ వద్ద ప్రత్యేక పెట్రోలింగ్ వాహనాలు జప్తు చేయడం జరిగింది.

మద్యం మత్తులో వీరంగం.. వ్యక్తి అరెస్ట్..

సిద్ధిపేట ప్రతినిధి మే 29(నినాదం):

నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ గణేష్ బెంగళూరు అయ్యంగార్ బేకరీ వద్ద మద్యం మత్తులో వీరంగం సృష్టించిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. మే 28 రాత్రి 9:30 గంటల సమయంలో బేకరీ నిర్వహిస్తున్న దయానంద్‌పై అదే గ్రామానికి చెందిన పల్లపు శేఖర్ (తండ్రి వెంకటయ్య) మద్యం సేవించి వచ్చి దాడికి పాల్పడ్డాడు. బేకరీ వద్ద హంగామా సృష్టించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, శేఖర్‌ను శుక్రవారం అరెస్ట్ చేసి సిద్ధిపేట కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఎవరైనా తుంటరి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

ప్రాణాలకు భరోసా...

- ప్రజలకు అండగా కొత్త అంబులెన్స్
- కార్పొరేట్ సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన కోటక్ మహీంద్రా బ్యాంక్
- అత్యవసర వైద్య సేవల్లో జిల్లాకు మరింత బలం

నారాయణపేట ప్రతినిధి, మే 29(నినాదం)

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు ఇంకా సవాళ్ల మధ్యనే కొనసాగుతున్న తరుణంలో కోటక్ మహీంద్రా బ్యాంక్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమం కింద అందించిన కొత్త అంబులెన్స్ జిల్లాకు ఊరటగా మారనుంది. జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఈ అంబులెన్స్‌ను ప్రారంభించ డంతో ప్రజల్లో ఆశలు చిగురించాయి. జిల్లాలో ప్రమాదాలు, గుండెపోటు, గర్భిణీల అత్యవసర తరలింపులు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో సమయానికి అంబులెన్స్ అందక ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో వైద్య సేవలకు చేరుకునేలోపే ప్రాణాలు కోల్పోయిన ఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త అంబులెన్స్ అందుబాటులోకి రావడం ఆరోగ్య రంగానికి కొంత ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు.

గ్రామీణ ప్రజలకు వేగవంతమైన సేవలు

నారాయణపేట జిల్లా విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో పాటు అనేక గ్రామాలు జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు సరిపడా వాహనాల కొరత ఉన్నట్లు పలుమార్లు ఆరోపణలు వచ్చాయి. కొత్త అంబులెన్స్‌తో కనీసం ఒక అదనపు సేవ ప్రజలకు అందుబాటులోకి రావడం విశేషం. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రమాదం జరిగిన తొలి గంటను “గోల్డెన్ అవర్”గా పరిగణిస్తారు. ఆ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి సమయంలో అంబులెన్స్ సేవలు కీలకంగా మారతాయి.

సీఎస్ఆర్ నిధులు ప్రజా సేవలకు ఉపయోగపడాలనే అభిప్రాయం

ప్రభుత్వ వ్యవస్థలపై పూర్తిగా ఆధారపడకుండా ప్రైవేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ అందించిన అంబులెన్స్ అదే దిశగా మంచి అడుగుగా భావిస్తున్నారు. జిల్లాలో విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారశాల మౌలిక వసతుల అభివృద్ధిలో కూడా కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని ప్రజలు కోరుతున్నారు.

కలెక్టర్ అభినందనలు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే సేవల్లో భాగస్వామ్యం కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలను గ్రామీణ స్థాయికి చేరవేయడంలో ఇటువంటి సహకారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటక్ బ్యాంక్ రీజినల్ హెడ్ శ్యామల ఘంటసాల, సర్కిల్ మేనేజర్ చందన్ ఫిలిప్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సత్య ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దూలపల్లి శ్రీ చైతన్య స్కూల్
తరలింపు నిలిపివేయండి

మండల విద్యాశాఖ అధికారికి

తల్లిదండ్రుల వినతి

కుత్బుల్లాపూర్, మే 29 (నినాదం)

వేల రూపాయల ఫీజులు చెల్లించుకొని, అవసరమైన పుస్తకాలు, నోట్ పుస్తకాలను కొనిపించి గుట్టుచప్పుడు కాకుండా దూలపల్లి లోని శ్రీ చైతన్య స్కూల్ ఈ ప్రాంతం నుండి తరలించుటకు ఏర్పాట్లు చేయడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందారు. విద్యార్థులను మోసం చేస్తూ గుట్టు చప్పుడు కాకుండా శ్రీ చైతన్య స్కూల్ దూలపల్లి నుండి బిచాన ఎత్తేసింది. విద్యార్థులకు తల్లిదండ్రులకు చెప్పకుండా శ్రీ చైతన్య స్కూల్లో మూసి వేయడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యాశాఖకు క్లోజింగ్ లెటర్ ఇవ్వకుండా శ్రీ చైతన్య యాజమాన్యం షిఫ్టింగ్ చేస్తుందని తల్లిదం డ్రులు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం దూలపల్లి శ్రీ చైతన్య తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేశారంటూ మండల విద్యాధికారిని కృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విద్యా సంవత్సరం స్కూల్ పుస్తకాలు, ఫీజులు కట్టించుకొని ఎలాంటి సమాచారం లేకుండా స్కూల్ తరలించే దుకు యాజమాన్యం పూనుకుందని విద్యాశాఖ అధికారి వివరించారు. ఇట్టి స్కూల్ తరలింపును నిలిపివేసి తమ పిల్లలకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. తల్లిదండ్రులకు చెప్పకుండా స్కూల్ క్లోజ్ చేస్తూ విద్యాశాఖకు మూసివేతకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాతపూర్వకంగా విద్యాశాఖకు సమాచారం ఇవ్వకుండా దూలపల్లి శ్రీ చైతన్య స్కూల్ మూసివేశారు. విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారి కృష్ణను విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ ఫీజులు కట్టించుకున్నారు, బుక్స్ కొనిచ్చారు, తీరా చూస్తే బోర్డు శ్రీ చైతన్య యాజమాన్యం తిప్పేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్కూల్ తరలింపుకు అనుమతి లేదు-ఎంఈఓ కృష్ణ

దూలపల్లి లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్యా హై స్కూల్ తరలింపుకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని దుండిగల్ విద్యాశాఖ అధికారి కృష్ణ తెలిపారు. విద్యార్థులకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్కూళ్లపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్కూలు తరలింపుపై అనుమతి లేకపోవడంతో యాజమాన్యం మూసివేతపై తమ దృష్టికి వచ్చిందని వివరించారు. ఈకార్యక్రమంలో దొడ్ల నాగరాజు, పోశెట్టి శ్రీనివాస్, రాజేందర్, వెంకట్ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు రుణాలు

మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ

చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య..

చేవెళ్ల మే 29 (నినాదం):

చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధికి చెందిన 15 మహిళా సంఘాలకు రూ. 2 కోట్ల విలువైన డ్వాక్రా రుణాల చెక్కులను మహిళా లబ్ధిదారులకు స్థానిక చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రశిక్షణ లో పాల్గొన్న చేవెళ్ల అసెంబ్లీ నాయకులు..

– చేవెళ్ల, మే 29(నినాదం)

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆవుల రామారావు

కోదాడ,మే 29(నినాదం):

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆవుల రామారావును నియమించారు. నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్‌లో అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తానని ఆవుల రామారావు తెలిపారు. కార్యక్రమంలో తుపాకుల భాస్కర్, ఏనుగుల ఏలేశ్వరావు, మట్టపల్లి శ్రీనివాస్, పొలంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో ఘనంగా ‘అతిథి’ రీ-రిలీజ్..

థియేటర్ వద్ద అభిమానుల కోలాహలం!

కొత్తగూడెం, మే29(నినాదం)

టాలీవుడ్ ప్రిన్స్, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం ‘అతిథి’ రీ-రిలీజ్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అభిమానుల హంగామా అంబరాన్ని తాకింది. సూపర్ కృష్ణ, ప్రిన్స్ మహేష్ బాబు భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొదుమూరి సురేష్ బాబు ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని మహేశ్వరి థియేటర్ నందు ఈ రీ-రిలీజ్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. సినిమా ప్రదర్శన సందర్భంగా థియేటర్ వద్ద పండుగ వాతావరణం నెలకొనగా, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సమక్షంలో అభిమానుల కోలాహలం, సంతోష కేరింతల మధ్య భారీ కేక్‌ను కట్ చేశారు. తమ అభిమాన హీరోను వెండితెరపై మళ్లీ చూసుకుంటూ అభిమానులు ఈలలు, గోలలతో థియేటర్ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కసగాల రాంబాబు, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కొదుమూరి సురేష్ బాబు, సీనియర్ అభిమానులు కూర ప్రసాద్, వల్లాల రమణ, కొయ్యడ నగేష్‌లతో పాటు థియేటర్ యాజమాన్యం వారు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ రీ-రిలీజ్ వేడుకను దిగ్విజయం చేశారు.

ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలి

బోధన్ ప్రతినిధి,మే29:(నినాదం)

ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని సాలూరా ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. సాలురా గ్రామంలోని చెరువులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. మాస్టర్ రోల్స్, కూలీల హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత నేపథ్యం లో ఉదయం పూట మాత్రమే పనులు చేయాలని, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించా లని, పని ప్రదేశంలో మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచా లని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్ ఖలీం ఉన్నారు.

పోచమ్మ దేవాలయం ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి మే 29(నినాదం):

చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామం లో జరుగుతున్న పోచమ్మ దేవాలయ ఉత్సవాల్లో భాగంగా బోనాల కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

రాహుల్ గాంధీని కలిసిన స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్, మే 29(నినాదం):

లోక్ సభ ప్రతిపక్షనేత రాహుగాంధీని శుక్రవారం ఢిల్లీలో తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్.మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు ముచ్చట్లను పంచుకున్నారు.

ఒంటికాలి పై విఓఏ ల నిరసన

కొడంగల్,మే 29(నినాదం)

బొంరాస్ పేట్ మండలం లోని మహిళా సమాఖ్య భవనం ఆవరణలో విఓఏలు ఒంటికాలి పై నిలబడి నిరసన తెలిపారు. శుక్రవారం తో సమ్మె 12 వ రోజుకు చేరింది. ప్రభుత్వం మొండి వైఖరి విడవాలని, తమ న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని కోరుతున్నారు.ఈకార్యక్రమంలో సూర్య నాయక్, రూప్లానాయక్, సురేందర్ రెడ్డి, దేవమ్మ, అనిత లక్ష్మణ్, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లి అశ్విన్ క్రికెట్ అకాడమీ బ్లూ టీం ఘనవిజయం

కీసర, మే 28, (నినాదం)

కీసర, ఘట్కేసర్ జిహెచ్ఎంసి పరిధి, రాంపల్లి అశ్విన్ క్రికెట్ అకాడమీలో ఈరోజు జరిగిన క్రికెట్ మ్యాచ్లో ద్రోణ క్రికెట్ అకాడమీ జట్టుతో తలబడి ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. దీనిలో భాగంగా అశ్విన్ క్రికెట్ అకాడమీ బ్లూ టీం ద్వితీ కుమార్, అక్షయ్ కుమార్, బద్రీనాథ్, రామ్ వీర్ అలాగే తమ టీం తో కలిసి ఘన విజయం సాధించారు. ఈ విజయానికి టీం తల్లిదండ్రులు అశ్విన్ అకాడమీ కోచర్లకు, టోర్నమెంట్ ఆర్గనైజేషన్ కి, మేనేజ్మెంట్ కి ధన్యవాదాలు తెలిపారు.

గ్రామీణ యువకులు క్రీడల వైపు ఆసక్తి కనబరచాలి

ఒకటో వార్డు కౌన్సిలర్ కోట్ల తిరుపతి

అమరచింత, మే 29, (నినాదం):

గ్రామీణ యువకులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఖానాపురం ఒకటో వార్డు కౌన్సిలర్ కోట్ల తిరుపతి అన్నారు. శుక్రవారం ఆయన తన వార్డులో యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తిరుపతి మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడల వైపు ఆసక్తి కనబరచాలని దానివల్ల దేహదారుఢ్యం మానసిక వికాసంతో పాటు గ్రామానికి పేరు తెచ్చిన వారు అవుతారని ఆయన అన్నారు. క్రీడల కోసం తనెప్పుడూ సహకరిస్తానని ఆయన అన్నారు. క్రికెట్ కిట్టు ను అందజేసిన కౌన్సిలర్ తిరుపతికి గ్రామ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ఏవైసీ కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, కావలి రవి, క్రీడాకారులు పాల్గొన్నారు.